

# ఎల్లో సింగం
## YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 203 | పేజీలు 11 | వెల 4/- | గురువారం 24 జూలై 2025


## విశాఖకు ఐటీ వర్షం



- రూ.20 వేల కోట్ల పెట్టుబడులతో ఉద్యోగ సునామి"
- 9వ ఎస్ఐపీబీ సమావేశంలో 4 కంపెనీల పెట్టుబడులకు ఆమోదం
- 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- లోకేష్ నాయకత్వంలో భారీ మైలురాయి
- సిఫీ డేటా సెంటర్ రూ.16,466 కోట్లతో
- ఐటీ రంగానికి కొత్త ఊపిరి
- విశాఖ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సీఎం దిశానిర్దేశం
- సత్వా, బీవీఎం, ఎఎన్ఎస్ఆర్... విశాఖకు గ్లోబల్ ఇమేజ్ తీసుకువచ్చే బ్రాండ్లు
- వైజాగ్‌ను టెక్‌హబ్‌గా తీర్చిదిద్దే కూటమి ప్రభుత్వం
- నారా లోకేష్ ఆశయ ధ్యేయం
- 113 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం
- రూ.5.94 లక్షల కోట్ల పెట్టుబడులు, 5.56 లక్షల ఉద్యోగాలు

# ఏపీలో పెట్టుబడుల పునాది




- ఏపీను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ గేట్ వేస్‌గా మారుస్తాం
- యూఏఈ-ఏపీ భాగస్వామ్యంతో పెట్టుబడుల నూతన యుగానికి శ్రీకారం
- నిర్మాణ రంగం, నాలెడ్జ్ ఎకానమీకి అమరావతి కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది
- నో పావర్టీ మిషన్‌తో సామాజిక, ఆర్థిక రంగాలలో సంక్షేమ విస్తరణ
- డిజిటల్ గవర్నెన్స్‌లో ఏపీ ముందంజ
- వాట్సాప్ ద్వారా 550 సేవలు
- గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ హబ్‌గా ఏపీ మారుస్తాం

"120 బిలియన్ డాలర్ల పెట్టుబడుల లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్‌ను వేగవంతమైన గేట్‌వేగా తీర్చిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. చమురు నుంచి గ్రీన్ హైడ్రోజన్ వరకు, వ్యవసాయం నుంచి ఎయ్ఐ వరకు విస్తృత అవకాశాలతో పెట్టుబడిదారులకు ఆహ్వానం పలికారు. 'ప్రతిపాదనలతో రండి - అనుమతుల వరకు మేమే పర్యవేక్షిస్తాం' అని చెబుతూ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు."

- దుబాయ్ తరహాలో ఏపీ మార్పు వైపు - సీఎం విజన్
- యూఏఈ నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు

# డేటా శకంలోకి దూసుకెళ్తున్న ఏపీ

- ఎఐ, డేటా సెంటర్లలో ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ గుర్తింపు
- 152-బిట్ క్వాంటమ్ కంప్యూటర్‌తో అమరావతికి నూతన గుర్తింపు
- విశాఖ డేటా హబ్‌గా అభివృద్ధి పథంలో
- కరిక్యులమ్‌లో ఎఐ, క్వాంటమ్ కోర్సులు
- విద్య రంగంలో విప్లవాత్మక మార్పులు
- యుఎఈ మాదిరిగా డిజిటల్ పరిపాలనలో సహకారం కోరుతున్న ఏపీ



# యూత్ ఐకాన్ మంత్రి లోకేష్




- జీ 42 ఇండియా సీఈఓ మనుకుమార్ జైన్ ప్రశంసలు
- టెక్నాలజీలో ఎపికి నూతన దిక్సూచి లోకేష్
- లోకేష్ దృష్టి.. డేటా భవిష్యత్తు
- ఏఐ తో ఆశావాహి ఆంధ్రప్రదేశ్
- ఏఐ హబ్ వైపు లోకేష్ దిశానిర్దేశం

ఎల్లో సింగం ఆధ్వర్యంలో
## ప్రజానాడి చైతన్యంతో యువతకు జీవిత దిక్సూచి







# ఏపీలో పెట్టుబడుల పునాది

## - ఏడాదిలోగా రూ.120 బిలియన్ల డాలర్ల లక్ష్యం: సీఎం






- **ఏపీను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ గేట్ వేస్‌గా మారుస్తాం: సీఎం**
- **యూఏఈ-ఏపీ భాగస్వామ్యంతో పెట్టుబడుల నూతన యుగానికి శ్రీకారం**
- **నిర్మాణ రంగం, నాలెడ్జ్ ఎకానమీకి అమరావతి కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది**
- **నో పావర్టీ మిషన్‌తో సామాజిక, ఆర్థిక రంగాలలో సంక్షేమ విస్తరణ**
- **డిజిటల్ గవర్నెన్స్‌లో ఏపీ ముందంజ**
- **వాట్సాప్ ద్వారా 550 సేవలు**
- **గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ హబ్‌గా ఏపీని మారుస్తాం**
- **దుబాయ్ తరహాలో ఏపీ మార్పు వైపు - సీఎం విజన్**
- **యూఏఈ మంత్రితో ద్వైపాక్షిక ఒప్పందం.. ఇండియా-యూఏఈలో ఏపీ కీలక పాత్ర**
- **ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్‌కు అడుగు ముందుకు**
- **2026లో అమరావతిలో క్వాంటం వ్యాలీ, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ప్రారంభం**
- **యూఏఈ నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సులో సీఎం చంద్రబాబు**

**అమరావతి, జూలై 23 (ఎల్లో సింగం):** అంతర్జాతీయ పెట్టుబడులకు ఏపీ గేట్ వేగా మారుతుందని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఏడాదిలో ఆంధ్రప్రదేశ్ 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షిస్తుందన్నారు. అందుకు అనువుగా రాష్ట్రంలో విధానాలకు రూపకల్పన చేశామని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు ప్రాజెక్టులకు తాను సమన్వయకర్తగా ఉంటానన్నారు. సుదీర్ఘ తీరప్రాంతంతోపాటు చమురు, గ్యాస్, ఫుడ్ ప్రాసెసింగ్, మైనింగ్, పర్యాటకం, ఆతిథ్యం ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేశారు. బుధవారం విజయవాడలోని ప్రయివేట్ హోటల్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ 2025 సదస్సుకు యూఏఈ ఆర్థిక, పర్యాటక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. వ్యూహాత్మకంగా తూర్పుతీర ప్రాంతంలోవున్న ఏపీ ఉత్తర- దక్షిణ భారత్‌లకు వారధిగా ఉందని సీఎం అన్నారు. భారత్‌లో ఏపీని సందర్శించిన తర్వాతే ఇతర ప్రాంతాలకు వెళ్లి చూడాలని దావోస్‌లో యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ తౌఖ్ అల్ మర్రిని ఆహ్వానించానని... ఈమేరకు ఏపీలోని విజయవాడలో ఇన్వెస్టోపియా సదస్సు నిర్వహించినందుకు అబ్దుల్లాకు ధన్యవాదాలు చెబుతున్నానని సీఎం వ్యాఖ్యానించారు.

### యూఏఈ- భారత్ సంబంధాల్లో ఏపీది కీలకపాత్ర

ప్రతికూలతలు, సవాళ్లు ఉన్నా దుబాయ్‌ని పర్యాటక స్వర్గధామంగా అక్కడి పాలకులు మార్చారని ముఖ్యమంత్రి అన్నారు. దుబాయ్‌లో ఇంటర్నెట్ సిటీ ఏర్పాటు చేస్తే తాను హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మించానన్నారు. 2021లో ప్రపంచమంతా కరోనా ప్రభావంతో ఇబ్బందుల్లో ఉంటే.. యూఏఈ విభిన్నంగా ఆలోచించి ఇన్వెస్టోపియాను స్థాపించి ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులకు తలుపులు తెరిచిందన్నారు. 1.1 కోట్లమంది జనాభావున్న యూఏఈలో 38 శాతం భారతీయులు ఉన్నారని వివరించారు. విశ్వసనీయమైన భాగస్వామ్య దేశంగా భారతీయులకు యూఏఈ విస్తృతమైన అవకాశాలు కల్పిస్తోందని, అలాగే భారతీయులు కూడా ఆ దేశానికి సేవలు అందిస్తున్నారన్నారు. 2024-25లో 100 బిలియన్ డాలర్ల వాణిజ్యం భారత్ -యూఏఈల మధ్య జరిగితే అందులో 1.5 బిలియన్ డాలర్ల వాణిజ్యం ఏపీనుంచి జరిగిందని సీఎం వెల్లడించారు.

భారత్ ఆర్థిక లక్ష్యాలు- ఏపీ ప్రత్యేకతలు

ప్రస్తుతం 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్.. 2029నాటికి మూడో స్థానానికి చేరుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ప్రయాణంలో ఆంధ్రప్రదేశ్ కూడా కీలకమైన భాగస్వామి అవుతుందని స్పష్టం చేశారు. తూర్పు తీర గేట్ వేగా ఉన్న ఏపీ వ్యూహాత్మకమైన ప్రాంతంలో ఉందని, అపారమైన వనరులున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. 2047నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించామని సీఎం స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐటీ నిపుణుల్లో ఎక్కువమంది తెలుగు రాష్ట్రాలకు చెందిన వారేనన్నారు. ప్రస్తుతం ఏపీలో నో పావర్టీ మిషన్‌తో పనిచేస్తున్నామని.. దీని కోసం పీ-4 విధానాన్ని అమలు చేస్తున్నట్టు వివరించారు. పీ-3 ద్వారా పెట్టుబడులకు మౌలిక వసతులు కల్పించటం లక్ష్యంగా పనిచేస్తే.. పీ-4 ద్వారా పేదలకు చేయూతను ఇస్తున్నట్టు తెలిపారు.

### టెక్నాలజీ ఆధారిత పాలన, పెట్టుబడులకు ప్రోత్సాహం

అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలోనే దేశానికి క్వాంటం వ్యాలీని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని సీఎం వివరించారు. 2026 జనవరినాటికి ఏపీలో క్వాంటం వ్యాలీ ప్రారంభమవుతుందన్నారు. యూఏఈ తరహాలోనే ఆంధ్రప్రదేశ్‌లోనూ పాలన అంతా ఆన్‌లైన్‌లో జరిగేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 550 పౌర సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం టెక్నాలజీని పెద్దఎత్తున వినియోగిస్తున్న రాష్ట్రంగా ఏపీ ఉందన్నారు. ఆధార్‌తోపాటు ఇళ్లను కూడా జియో ట్యాగింగ్ చేసి ప్రభుత్వ సేవలు అందిస్తున్నట్టు వివరించారు. వివిధ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందించినట్టు తెలిపారు. నీటి వనరులు, వ్యవసాయం, పండ్ల ఉత్పత్తి, డైరీ, ఆక్వాలాంటి రంగాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందన్నారు. డిజిటల్ టెక్నాలజీ వినియోగం, నైపుణ్యమున్న మానవ వనరుల పరంగానూ ఏపీ బలంగా ఉన్నట్టు సీఎం వివరించారు.

### ప్రతిపాదనలతో వచ్చి పెట్టుబడులు పెట్టండి

పెట్టుబడి పెట్టాలని భావించిన మరుక్షణం నుంచే అనుమతులు వచ్చే వరకూ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని సీఎం హామీ ఇచ్చారు. అనుమతుల అంశాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం నేరుగా పర్యవేక్షిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ఈజ్ ఆఫ్ డూయింగ్- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లను వచ్చి పరీక్షించుకోవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు. సమీప భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీ రంగానిదేనని.. 5 గిగావాట్ల ఉత్పత్తి దేశీయ లక్ష్యంలో ఏపీ కూడా ముఖ్య భాగస్వామిగా మారుతుందన్నారు. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఎగుమతులకు విశాఖ, కాకినాడ ప్రాంతాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. దేశంలోనే మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని తయారు చేస్తామన్నారు. దీనికి సంబంధించి ఒక ఏడాది యాక్షన్ ప్లాన్ కూడా సిద్ధం చేశామన్నారు. పర్యాటకం, ఆతిథ్యం, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరోస్పేస్, ఆయిల్ గ్యాస్, పెట్రో కెమికల్స్ రంగాల్లోనూ ఏపీలో ఆకాశమే హద్దుగా అవకాశాలున్నట్టు సీఎం స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మాణం, నాలెడ్జి ఎకానమీ రంగాల్లో పెట్టుబడులు పెట్టొచ్చన్నారు. త్వరలోనే విశాఖ నగరంలో గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతోందని సీఎం వెల్లడించారు. త్వరలో అమరావతి నుంచి హజ్ యాత్రకు మక్కా వెళ్లే వారికోసం ప్రత్యేక విమాన సర్వీసును ప్రారంభిస్తామని తెలిపారు. మరోవైపు లులూలాంటి అంతర్జాతీయ షాపింగ్ మాల్ బ్రాండ్ విశాఖ, విజయవాడలో మాల్స్‌ను ఏర్పాటు చేస్తోందని. త్వరలో అమరావతిలోనూ ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు, యూఏఈ ఆర్థిక పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌఖ్ అల్ మర్రి సమక్షంలో ఏపీ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు, యూఏఈ ఇన్వెస్టోపియా సంస్థలు పెట్టుబడులకు సంబంధించిన అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ సదస్సులో ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎస్ కె విజయానంద్, సీఐఐ ప్రెసిడెంట్ ఆర్.ముకుందన్, లూలూ ఇంటర్నేషనల్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ యూసుఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం పెట్టుబడులకు సంబంధించి సీఎం చంద్రబాబు, యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ తౌఖ్ అల్ మర్రి మధ్య ద్వైపాక్షి చర్చలు జరిగాయి.


## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# విశాఖకు ఐటీ వర్షం

- రూ.20 వేల కోట్ల పెట్టుబడులతో ఉద్యోగ సునామి
- 9వ ఎస్ఐపీబీ సమావేశంలో 4 కంపెనీల పెట్టుబడులకు ఆమోదం
- 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- లోకేష్ నాయకత్వంలో భారీ మైలురాయి
- సిఫీ డేటా సెంటర్ రూ.16,466 కోట్లతో
- ఐటీ రంగానికి కొత్త ఊపిరి
- విశాఖ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సీఎం దిశానిర్దేశం
- సత్వా, బీవీఎం, ఎఎన్ఎస్ఆర్.. విశాఖకు గ్లోబల్ ఇమేజ్ తీసుకువచ్చే బ్రాండ్లు
- వైజాగ్‌ను టెక్‌హబ్‌గా తీర్చిదిద్దే కూటమి ప్రభుత్వం
- నారా లోకేష్ ఆశయ ధ్యేయం
- 113 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం
- రూ.5.94 లక్షల కోట్ల పెట్టుబడులు, 5.56 లక్షల ఉద్యోగాలు



**అమరావతి, జూలై 23(ఎల్లో సింగం):** ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్... మంత్రివర్గ సహచరులతో కలిసి పెట్టుబడుల కోసం చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలో ప్రతిష్టాత్మత సంస్థలను రాష్ట్రానికి రప్పించడంలో మరో అడుగు ముందుకుపడింది. రాష్ట్రానికి కొత్తగా మరో 4 కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ప్రతిష్టాత్మక సంస్థలైన సిఫి, సత్వా, బీవీఎం, ఎఎన్ఎస్ఆర్ సంస్థలు రూ.20,216 కోట్ల పెట్టుబడులకు ముందుకు రాగా... ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సందర్భంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన సబ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్ ... సమావేశంలో ఆయా పెట్టుబడులు గురించి వివరించారు. ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖ ఖ్యాతి మరింతగా పెరుగుతుందన్నారు. ఈ పెట్టుబడులపై ఆయా సంస్థలతో జరిపిన చర్చలు, వాటి స్థితిగతులు, బలాబలాలను వెల్లడించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ... భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలన్నారు. విశాఖలో భూమి లభ్యత తక్కువగా ఉందని... ఇప్పటికే అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ సహా అనేక సంస్థలకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో విశాఖకు వచ్చే సంస్థలకు అనువైన భూమిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతుల సమస్యలు రాకుండా ప్రణాళికలు అమలు చేయాలని సీఎం ఆదేశించారు. పూణె, బెంగుళూరువంటి పట్టణాల్లో ట్రాఫిక్, మౌలిక సదుపాయాల సమస్యలను ఈ సందర్భంగా అధికారులు ప్రస్తావించగా... అటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. విమానాశ్రయం- రైలు కనెక్టవిటీ, హైవే రోడ్లు, మెట్రోవంటి వాటిపై ముందస్తు ప్రణాళికలతో అధికారులు పనిచేయాలన్నారు. పూణె, బెంగుళూరువంటి చోట్ల నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మన దగ్గర తలెత్తకుండా చూడాలన్నారు. కంపెనీలను ఏర్పాటు చేయడంతో పాటు సామాన్య ప్రజలు ఆయా ప్రాంతాల్లో నివసించడానికి అవసరమైన ఎకో సిస్టం కూడా ఉండాలనే విషయాన్ని గుర్తుపెట్టుకుని ప్రణాళికలు అమలు చేయాలని సీఎం సూచించారు.

**వివిధ కంపెనీల పెట్టుబడుల వివరాలు:**

- సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్.. విశాఖపట్నంలో మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 200 మందికి ఉపాధి లభించనుంది. రెండో దశలో రూ.15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి.
- సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం- మధురవాడలో రూ.1,500 కోట్ల పెట్టుబడులు పెడుతుండగా, 25,000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి.
- బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం -ఎండాడలో రూ.1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 15,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయి.
- ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం- మధురవాడలో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తద్వారా 10,000 ఉద్యోగావకాశాలు వస్తాయి.

**సిఫీ:**

సిఫీ టెక్నాలజీస్ ప్రముఖ ఐటీ కంపెనీలలో ఒకటి. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీకి సంబంధించి సొల్యూషన్స్, సర్వీసెస్ ప్రొవైడర్‌గా పనిచేస్తుంది. సిఫీ టెక్నాలజీస్ లిమిటెడ్ రూ.3,621 కోట్ల టర్నోవర్. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ రూ.1,114 కోట్ల టర్నోవర్ కలిగివుంది. రెండు ప్రాజెక్టులుగా వివిధ దశల్లో ఏపీలో తమ సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది.

**సత్వా:**

సత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రెసిడెన్షియల్, కమర్షియల్ ఐటీ, ఐటీఈఎస్ పార్కులకు సంబంధించిన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడంలో అనుభవముంది. ప్రస్తుతం 8 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న సత్వా... 80 మిలియన్ చదరపు అడుగుల మేర కార్యాలయ సముదాయాలను నిర్మిస్తోంది.

**బీవీఎం:**

కపిల్ గ్రూపునకు చెందిన బీవీఎం ఎనర్జీ, రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విశాఖలో మినీ స్మార్ట్ టెక్ సిటీ ఏర్పాటు చేయనుంది. గ్రేడ్ ఏ ప్లస్ ఆఫీస్ స్పేస్, కోవర్కింగ్ స్పేస్, ఎంప్లాయీ రెసిడెన్సెస్ వంటివి ఏర్పాటు చేయనుంది. కపిల్ గ్రూపు సంస్థకు గతంలో ఫైనాన్సియల్ సర్వీసెస్, స్టార్ హెూటల్స్, ఐటీ పార్క్ నిర్మాణంలో అనుభవం ఉంది.

**ఏఎన్ఎస్ఆర్:**

ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డిజైనింగ్, ఎస్టాబ్లిషింగ్, జీసీసీ ఆపరేటింగ్‌లో మార్కెట్ లీడర్‌గా ఉంది. ఇండియాతో సహా పోలాండ్, యూఏఈలో కూడా కార్యకలాపాలు సాగిస్తోంది. లక్షా 50 వేలమంది ఉద్యోగులతో ఉన్న 12 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ సముదాయం కలిగిఉంది.

**113 ప్రాజెక్టులు, రూ.5,94,454 కోట్ల పెట్టుబడులు:**

కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో 113 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగలో 11, ఐటీలో 11, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టుబడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,94,454 కోట్ల విలువైన పెట్టుబడులు వస్తున్నాయి. అలాగే 5,56,568 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి.

# యూత్ ఐకాన్ మంత్రి లోకేష్

## - జీ 42 ఇండియా సీఈఓ మనుకుమార్ జైన్ ప్రశంసలు

- టెక్నాలజీలో ఏపికి నూతన దిక్సూచి లోకేష్
- లోకేష్ దృష్టి.. డేటా భవిష్యత్తు
- ఏఐ తో ఆశావాహి ఆంధ్రప్రదేశ్
- ఏఐ హబ్ వైపు లోకేష్ దిశానిర్దేశం

**అమరావతి, జూలై 23(ఎల్లో సింగం):** ఆంధ్రప్రదేశ్ ఐటీ మంత్రి నారా లోకేష్‌తో సమావేశమై చర్చలు జరపటం గొప్ప అనుభూతిని ఇచ్చిందని జీ 42 ఇండియా సీఈఓ మనుకుమార్ జైన్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇన్వెస్టోపియా గ్లోబల్ – ఆంధ్రప్రదేశ్ సదస్సులో భాగంగా ఫైర్‌సైడ్ చాట్‌లో మంత్రి లోకేష్‌తో భవిష్యత్ టెక్నాలజీలు.. ఏఐ, డేటా సెంటర్లు, సూపర్ కంప్యూటర్ల గురించి చాలా ఉత్తేజకరమైన, ఫలవంతమైన సంభాషణ జరిగిందన్నారు. ప్రజా జీవితాలపై ప్రభావం చూపేలా అత్యాధునిక సాంకేతికతను భారీ స్థాయిలో వినియోగంలోకి తేవటంపై తాము చర్చించామన్నారు. లోకేష్ ఆలోచనల్లో స్పష్టత, టెక్నాలజీపై లోతైన అవగాహన నిజంగా స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. ఆయన గత పదేళ్లకు పైగా నాకు మంచి మిత్రుడిగా, మార్గదర్శిగా ఉన్నారు. ఆయన 2015లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్‌ఫోన్ ఫ్యాక్టరీని స్థాపించేలా నన్ను ఒప్పించారు. ఆ నిర్ణయం గొప్ప మార్పు తీసుకొచ్చింది. ఏపీని టెక్నాలజీ, ఐఏలకు ప్రధాన కేంద్రంగా మార్చేందుకు అవిశ్రాంతంగా శ్రమిస్తూ.. మంత్రి లోకేష్ నేడు నిజమైన యూత్ ఐకాన్‌గా ఆవిర్భవించారని ఎక్స్ వేదికగా మను జైన్ కొనియాడారు.



# డేటా శకంలోకి దూసుకెళ్తున్న ఏపీ

- ఎఐ, డేటా సెంటర్లలో ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ గుర్తింపు
- 152-బిట్ క్వాంటమ్ కంప్యూటర్‌తో అమరావతికి నూతన గుర్తింపు
- విశాఖ డేటా హబ్‌గా అభివృద్ధి పథంలో
- కరిక్యులమ్‌లో ఎఐ, క్వాంటమ్ కోర్సులు
- విద్య రంగంలో విప్లవాత్మక మార్పులు
- యుఎఈ మాదిరిగా డిజిటల్ పరిపాలనలో సహకారం కోరుతున్న ఏపీ
- 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా ఏపీ ప్రయాణం
- ఇన్వెస్టోపియా సదస్సులో చాట్‌జిపిటిపై లోకేష్ ప్రశంసలు



**విజయవాడ, జూలై 23(ఎల్లో సింగం):** డేటా విప్లవం ద్వారా అంతర్జాతీయంగా వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో నిలుస్తోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. విజయవాడ నోవాటెల్ హోటల్‌లో ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యాన బుధవారం జరిగిన ఇన్వెస్టోపియా గ్లోబల్ – ఆంధ్రప్రదేశ్ సదస్సులో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐ, డేటా సెంటర్లపై జరిగిన చర్చలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... సౌత్ ఆసియాలోనే తొలి 152 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ ఏపీ రాజధాని అమరావతిలో వచ్చే జనవరిలో ఆవిష్కృతం కాబోతోందన్నారు. ఇది యావత్ ఎకో సిస్టమ్‌ను మార్చబోతోంది. విశాఖపట్నం డేటా సిటీగా అభివృద్ధి చెందుతోంది. అంతర్జాతీయంగా పలు ప్రఖ్యాత సంస్థలు విశాఖలో తమ డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయి.

ఇప్పటివరకు సాంప్రదాయ విద్యావిధానం కొనసాగుతున్న నేపథ్యంలో ఏఐ వంటి అధునాతన సాంకేతికతకు ట్రాన్స్‌ఫార్మేషన్ కష్టతరమైన పనే. అందుకే అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యలో ఏఐ స్కిల్ డెవలప్ ప్రోగ్రామ్‌లను ప్రవేశపెడుతున్నాం. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి పాఠ్యాంశాలతో కరిక్యులమ్‌లో సమూల మార్పులు తెస్తున్నాం.

రోజువారీ పరిపాలనలో ఏఐ వినియోగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నది మా ప్రభుత్వ లక్ష్యం. పాదయాత్ర సమయంలో ప్రజలు సాధారణ ల్యాండ్ రికార్డుల కోసం ఇబ్బందులు పడటం నేరుగా గమనించాను. అందుకోసం ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏఐ వినియోగం ద్వారా ప్రజలకు సులభతరమైన పౌరసేవలు అందించడంపై దృష్టిసారించాం. మనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టి 600 రకాల పౌరసేవలను ప్రజలకు వేగవంతంగా అందిస్తున్నాం. ఇందుకోసం వివిధ ప్రభుత్వశాఖలను అనుసంధానిస్తూ అతి పెద్ద బ్యాక్‌ఎండ్ డేటా లేక్‌ను తయారుచేశామని మంత్రి లోకేష్ వివరించారు.

ఏఐ సాంకేతితను అందిపుచ్చుకోవడంలో మేం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఏఈ)ని ఆదర్శంగా తీసుకుంటున్నాం. ప్రపంచంలో తొలిసారిగా ఏఐ మంత్రిత్వశాఖను ఏర్పాటుచేసిన దేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో ఏఐ సాంకేతికతను యుఏఈ వినియోగిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కారణంగా ఉద్యోగావకాశాలు కోల్పోతామన్న కొందరి వాదనతో నేను ఏకీభవించను.

ప్రతి పారిశ్రామిక విప్లవం కొత్త ఉద్యోగాలు సృష్టిస్తుందని నేను నమ్ముతాను. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఆవిర్భవించబోతోంది. జీ టు జీ కొలాబరేషన్ లో భాగంగా యుఎఈ – ఆంధ్రప్రదేశ్ పరస్పర సహకారం ద్వారా డిజిటల్ ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేయాలని మేం భావిస్తున్నాం. ఏఐ, డేటా సెంటర్లు, డిజిటల్ ఆవిష్కరణలు, స్మార్ట్ గవర్నెన్స్ ద్వారా ఆర్థిక వృద్ధిని ముందుకు నడిపించే మార్గాలను అన్వేషిస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఫైర్‌సైడ్ చాట్‌లో తనకు ఇష్టమైన ఏఐ అప్లికేషన్ చాట్ జీపీటీ అని లోకేష్ చెప్పారు. ఈ కార్యక్రమానికి జీ42 ఇండియా సీఈఓ మనుజైన్ హాజరుకాగా, ప్రైమస్ పార్టనర్స్ వైస్ ప్రెసిడెంట్ రక్ష శ్రద్ధ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా రెన్యువబుల్ ఎనర్జీ, ఇన్ ఫ్రా, డిజిటల్ గవర్నెన్స్, ఏఐ ఫస్ట్ యూనివర్సిటీ, జీనోమ్ సీక్వెన్సింగ్, క్వాంటమ్ వ్యాలీ, లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్ బిన్ తక్ ఆల్‌మరితో మంత్రి లోకేష్ చర్చించారు. ఆయా రంగాల్లో పెట్టుబడులకు యూఏఈ తరపున సహకారం అందించాల్సిందిగా కోరారు. దీనికి అబ్దుల్ బిన్ స్పందిస్తూ యూఏఈ పర్యటనకు రావాల్సిందిగా మంత్రి లోకేష్‌ను ఆహ్వానించారు.

## ఎల్లో సింగం ఆధ్వర్యంలో

# యువతకు చైతన్యం... మత్తుకు చెక్




**మంగళగిరి, జూలై 21(ఎల్లో సింగం):** యువత మత్తు వ్యసనానికి బానిస కాకుండా, ఉన్నత స్థాయికి ఎదగాలని దృఢ సంకల్పంతో ఎల్లో సింగం ఆధ్వర్యంలో "ప్రజానాడి" రూపంలో యువత ఎదుగుదల లక్ష్యంగా డ్రగ్స్ మరియు మానవ సంబంధాలపై నవులూరు జడ్పీ హై స్కూల్‌లో బుధవారం విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పటుచేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మత్తు వ్యసనం బారీన పడకుండా మానవ సంబంధాలపై స్పష్టత కల్పించారు.

ఈ కార్యక్రమంలో 'ప్రజానాడి చైతన్యంతో యువతకు జీవిత దిక్సూచి' అని మత్తు పదార్థాల దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యువత మత్తు వ్యసనంలో చిక్కుకుంటే వారి వ్యక్తిగత, సామాజిక ప్రగతికి పెద్ద ముప్పు అని హెచ్చరించారు. అందువల్ల యువత మత్తుకు దూరంగా ఉండాలని, తమ లక్ష్యాలపై కేంద్రీకరించాలని సూచించారు.

అంతేకాకుండా, మానవ సంబంధాల పట్ల అవగాహన పెంపొందించడమూ ఈ కార్యక్రమంలో ముఖ్యాంశంగా నిలిచింది. "ప్రజానాడి" మంచి మానవ సంబంధాలు జీవితాన్ని సంతోషకరంగా, విజయవంతంగా తీర్చిదిద్దడంలో ఎంత కీలకమో వివరించారు. యువతలో బలమైన సంబంధాలు, అవగాహన కలిగితేనే సమాజంలో మంచి మార్పులు సాధ్యమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్లో సింగం ఛైర్మన్ వి.సూర్య చౌదరీ, డైరెక్టర్ నవీన్, కెమెరా మ్యాన్ సౌరభ్ కూమార్, ఎస్ కే రాజు కళ బృందం, నవులూరు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.








# ప్రజల మధ్య ప్రజా నాయకురాలు

- కప్పలబండలో ఎమ్మెల్యే పల్లె సింధూరమ్మకు ఘనస్వాగతం
- ఇంటింటికి హారతులతో స్వాగతం
- ప్రజల మన్ననలు, సమస్యలపై స్పందన
- సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతం
- కూటమి ధ్యేయం - సంక్షేమమే లక్ష్యం
- హంద్రీనీవా ద్వారా చెరువులకు నీరందే లక్ష్యం
- చంద్రబాబు సంక్షేమాన్ని ఇంటింటికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే
- ఆరోగ్యశ్రీ, సహాయ నిధులపై హామీ ఇచ్చిన ఎమ్మెల్యే
- పాలకురాలిగా కాకుండా ప్రజల ఇంటివారిలా కలిసిన ఎమ్మెల్యే సింధూర





పుట్టపర్తి :జూలై 23(ఎల్లో సింగం)
పుట్టపర్తి నియోజవర్గం కప్పల బండలో నిర్వహించిన ఇంటింటికి కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ప్రజలు నీరాజనాలు పలికారు. పుట్టపర్తి మండలం కప్పలబండ లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బుధవారం నిర్వహించిన ఇంటింటికి కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ప్రజలు నీరాజనాలు పలికి అపూర్వ స్వాగతం పలికారు. అడుగడుగునా ఎమ్మెల్యే పల్లె సింధూర కు హారతులు పట్టి తిలకం దిద్ది ఇంటింటికి ఆహ్వానించారు. ఏడాది లో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు కరపత్రాల ద్వారా ప్రజలకు వెల్లడించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ఇంటింటికి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులు , 2 రిజర్వాయర్లను హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలతో నింపడమే ప్రధాన ధ్యేయం అన్నారు. ఈ ఐదేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపడమే తన కర్తవ్యం అని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడుని ఎల్లప్పుడూగుర్తు పెట్టుకోవాలని కోరారు. ఇంటింటి కార్యక్రమంలో భాగం గా ఎస్సీ కాలనీలో రత్నమ్మ కు ఇద్దరు కుమారులైతే ఒకకుమారునికి అసలు తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు పడలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి అక్కడే ఉన్న పంచాయతీ కార్యదర్శి మరియు సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శి కి ఈ విషయాన్ని వెల్లడించి వారికి న్యాయం చేయాలని సూచించారు. అంతేకాకుండా తన భర్త ఈశ్వరప్పకు గుండె సమస్య ఉందని ఆర్థిక ఇబ్బందుల వల్ల చికిత్స పొందలేకపోతున్నామని ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని ఎమ్మెల్యేని కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా న్యాయం చేసే విధంగా చూస్తానని అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామంలో ఇంకా తల్లికి వందనం పథకం ద్వారా అర్హులై ఉండి డబ్బులు అందని వారినీ గుర్తించి తక్షణమే ఆ నిధులు మంజూరు అయ్యేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల టీడీపీ కన్వీనర్ పెడబల్లి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు విజయకుమార్ , సర్పంచ్ పెద్దన్న ,ఎంపీటీసీ మధురిమ, మారుతి నాయుడు, మాజీ జెడ్పిటిసి శ్రీ రామ్ నాయక్, బొమ్మయ్య, వెంగళమ్మ చెరువు సింగల్ విండో అధ్యక్షుడు శ్రీరామ్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు పుల్లప్ప, గుర్రం బాబు ,గద్దె మహేష్ ,మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ ,విశ్వనాథ్ ,శివ శంకర, శ్రీనివాసులు, సుబ్బిరెడ్డి కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజమే కోసమే పీ4 విధానం

### -పోస్టర్ను విడుదల చేసిన మంత్రి నాదెండ్ల



అమరావతి, జూలై 23(ఎల్లో సింగం)
ప్రపంచ దేశాలకు పెను సవాలుగా నిలిచిన పేదరికాన్ని తరిమికొట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూపొందించిన సమగ్ర విధానం “పీ4 %-% పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం” అని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ఈరోజు సచివాలయంలో తెనాలి విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం జరిగింది. అనంతరం పీ4 పోస్టర్‌ను అధికారులతో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరలో పూర్తి వివరాలతో. వెబ్సైట్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఎన్నారైలు, ఇతర ప్రాంతాల్లో ఉన్న తెనాలి వాసుల సహకారం తీసుకుంటూ, వారిని భాగస్వాములుగా మార్చే ప్రణాళిక చేపడుతున్నట్లు తెలిపారు. దీంతో ఎక్కువ మంది మహిళలు యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. 2047 విజన్ లో భాగంగా 2029 నాటికి 50 లక్షల కుటుంబాలను పేదరికం నుంచి అభివృద్ధి వైపు నడిపించేందుకు కూటమి ప్రభుత్వం రూపొందించిన బృహత్తర కార్యక్రమం అన్నారు. పేదల సంక్షేమం, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించి, వారికి అవసరమైన మద్దతు కల్పించడం జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చడమే పీ4 ముఖ్య ఉద్దేశమనన్నారు. తెనాలి నియోజకవర్గంలో సుమారు 14280 బంగారు కుటుంబా లను ఇప్పటికే గుర్తించామని వారికి అండగా నిలిచేందుకు 376 మంది ముందుకు వచ్చారన్నారు. వీరు దాదాపు 3289 మందిని దత్తత తీసుకున్నారు.. డేటా వెరిఫికేషన్ అనంతరంవీరి సహాయంతో వారికి ఉపాధి, చదు. వులకు తోడ్పాటు, వ్యవసాయ సాగు మార్కెటింగ్, బ్యాంకు రుణాలు ఇప్పించడం, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి వైద్య సహాయం తదితర అంశాల్లో సహాయం అందించడం జరుగుతుందన్నారు. త్వరలో మార్గదర్శకులతో పరిచయ కార్యక్రమం తెనాలిలో నిర్వహిస్తామని మంత్రి నాదెండ్ల తెలిపారు. ఈ యాక్షన్ ప్లాన్ తెనాలి నియోజకవర్గానికి ఒక రోడ్ మ్యాప్ లా మారుతుందన్నారు.సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ, తెనాలి ఎమ్మార్వో గోపాలకృష్ణ, కొల్లిపర ఎమ్మార్వో జి సిద్ధార్థ, తెనాలి ఎంపీడీవో దీప్తి, ఎంపీడీవో కొల్లిపర విజయలక్ష్మి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లక్ష్మీపతిరావు, సహాయ గణాంక అధికారి మహిళా పోలీసులు, స్వర్ణాంధ్రవిజన్ మేనేజ్మెంట్ యూనిట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్లలో ప్రతి రోజు నిర్దేశిత సమయంలో అహారం అందించాలి



గుంటూరు, జూలై 23(ఎల్లో సింగం)
అన్నక్యాంటీన్లలో ప్రతి రోజు నిర్దేశిత సమయంలో అహారం అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఆర్టీఓ ఆఫీస్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలోని 7 అన్న క్యాంటీన్లలో ప్రభుత్వ నిర్దేశిత సమయానికి అనుగుణంగా ఆహారం అందించాలని, వారి సంఖ్యకు అనుగుణంగా ఇండెంట్ ఉండేలా చూడాలని అక్షయ పాత్ర సిబ్బందికి తెలిపారు. క్యాంటీన్లలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నోడల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. క్యాంటీన్లలో శుభ్రమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. క్యాంటీన్లలో ఆహార పదార్థాల నాణ్యత, సూచనలను క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవచ్చని, క్యూఆర్ కోడ్ పై క్యాంటీన్ కి వచ్చే వారికి తెలియచేయాలన్నారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలు అమలుచేసి

## సుపరిపాలన అందించటమే కూటమి ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం

**అవనిగడ్డ :జులై 23::ఎల్లో సింగం న్యూస్**
అవనిగడ్డ 2వ వార్డు ఎస్టీ కాలనీలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ,స్థానికంగా ఉన్న సమస్యలను రికార్డు చేస్తూ, ప్రభుత్వ పనీతీరు ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వార్డులో ఎవరికైనా రాకపోతే, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని హామీ ఇచ్చారు. అలాగే ఇంకా మరెన్నో పథకాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా అమలుపరుస్తామని, కూటమి ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషం గా ఉన్నారని తెలిపారు.జగన్ రెడ్డి హయాంలో రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసినా, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టినా కూటమి ప్రభుత్వం ఏర్పడి చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన నాటి నుండి, ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా, ప్రతి నెలా పెన్షన్లు, ప్రతి నెల రేషన్, ప్రతినెలా ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు, దీపం పథకం లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు,ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ, ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని చూడాలని కోరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు గారని, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, అమరావతి రాజధానిని నిర్మించాలన్న, పోలవరాన్ని పూర్తి చేయాలన్న కూటమి ప్రభుత్వం ఇంకా 30 సంవత్సరాలు అధికారంలో ఉండాలన్న అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి వెంకటేశ్వరరావు,కర్రా సుధాకర్, బండే రాఘవ, పర్చూరి దుర్గాప్రసాద్,మండలి రామ్మోహన్ రావు, బచ్చు హనుమాన్,బండే కనకదుర్గ, బచ్చు కృష్ణ కుమారి, మెగావత్తు గోపి, దాసినేని శ్రీనివాసరావు,అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ ,కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, జట్టవత్తు



శ్రీను,ఆది బుజ్జి, కమ్మిలి సుబ్రమణ్యం ,దాసినేని సాంబయ్య మైల హరిబాబు, ఆకుల సీతామహాలక్ష్మి,బాలమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఎల్ కోట మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు

- మండలంలో రెండు ఆలయాలకు దీప నైవేద్య నిధులు మంజూరు
-ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి వినతిపై రెండు దేవాలయాలకు 10000
-చొప్పున నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి దేవదాయ శాఖ మంత్రి,
-ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన రంగరాయపురం గ్రామస్తులు,



**లక్కవరపుకోటజూలై 23(ఎల్లో సింగం)**
“సుపరిపాలన తొలిఅడుగు - ఇంటింటికి తెలుగుదేశం” కార్యక్రమం బుధవారం లక్కవరపుకోట మండలం రంగారాయపురం గ్రామంలో మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు గారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి గ్రామంలో గల ప్రతి ఇంటింటికి విస్తృతంగా తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి పథకాల అమలవుతున్న తీరును వివరించడంతోపాటు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ హయాంలోనే రంగారాయపురం గ్రామంలో అభివృద్ధి జరిగిందని సురక్షిత మంచినీటి పథకంలో భాగంగా జేజేఎం పథకం కింద 38 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని... గ్రామంలో గల ప్రధాన రహదారి తారు రోడ్డుని తెలుగుదేశం హయాంలోనే వేశామని మరియు బిల్డింగులు అభివృద్ధి జరిగాయని గ్రామస్తుల దృష్టికి తీసుకువెళ్లారు రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి పట్టంకట్టి గ్రామాలను మరింత అభివృద్ధి పరచుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు, కరెడ్ల శ్రీను,భీమాలి రాము నాయుడు మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## గిరిజన రైతులకు సబ్సిడీ ఎరువుల పంపిణీ




**సీతంపేట జూలై 23(ఎల్లో సింగం)**
సీతంపేట మండలం చిన్నబగ్గ రైతు భరోసా కేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అదేశాలు మేరకు గిరిజన రైతులకు సబ్సిడీ ఎరువులను ఎఎంసి చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులను సబ్సిడీ పై అందజేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను, ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. ఈకార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మరియు సర్పంచ్ బి నీలయ్య ,బీసీ సెల్ అధ్యక్షులు రత్నాల రంగనాధం వైస్ ప్రెసిడెంట్ వూయిక నాగేశ్వరరావు , సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం భారతరాజు ,యూనిట్ ఇంచార్జ్ బి ఉమాకాంత్ ఓబియో సోనూ కార్యకర్తలు పాల్గున్నారు.

# వంతెనకు పొంచి ఉన్న ప్రమాదం

**- సీతంపేట మండల పరిధిలోని గడిగుజ్జి గ్రామ సమీపంలో వాగుపై నిర్మించిన వంతెన ప్రమాదకరంగా మారింది.**

**సీతంపేట జూలై 23(ఎల్లో సింగం)**
సీతంపేట మండల పరిధిలోని నాయకమ్మగూడ పంచాయతీ గడిగుజ్జి గ్రామ సమీపంలో ని వాగుపై నిర్మించిన వంతెన ప్రమాదకరంగా మారింది. ఇటు సీతంపేట వీరఘట్టం అటు గుమ్మలక్ష్మీపురం అనుసంధానంగా ఉన్న ఈ వంతెన అనేక గ్రామాల ప్రజల రాకపోకలకు రవాణాకు ఎంతో ఉపయోగపడుతుంది. 45 ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన శిధిలావస్థకు చేరుకొని ప్రమాదకరంగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. కురుస్తున్న రోడ్డుపై నుండి వచ్చిన వరద నీరు కిందికి దిగి సైడ్ గోడ రోజురోజుకి కూలిపోతుండడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్న నేపథ్యంలో ఏమైనా ప్రమాదాలు సంభవిస్తాయో ఏమనని వాహనదారులు చుట్టుపక్కల, గ్రామాల ప్రజలు భయాందోళనకు



గురవుతున్నారు. తక్షణమే అర్ అండ్ బి అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు

## అన్న క్యాంటీన్లో ఎటువంటి మరమ్మతులు ఉండరాదు

**-విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు**



**విజయవాడ, జూలై 23(ఎల్లో సింగం)**
నగర పరిధిలో గల అన్న క్యాంటీన్లలో ఎటువంటి మరమ్మత్తులు ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం బుధవారం సాయంత్రం గాంధీజీ మహిళా కళాశాల వద్దగల అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లో విజయవాడ నగరపాలక సంస్థ వారు కల్పించే సౌకర్యాలలో ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదని, ఎక్కడ మరమ్మతులు వచ్చినా వెంటనే పూర్తి చేసి ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని, ఎటువంటి నిర్మాణ మరమ్మతులైన త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు. ప్రతిరోజు నోడల్ ఆఫీసర్లు తమ తమ అన్న క్యాంటీన్లను పరిశీలించి ఎటువంటి మరమ్మత్తులు లేకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, ఆహారంలో నాణ్యత, పారిశుద్ధ్య నిర్వహణ కచ్చితంగా ఉండేటట్టు చూసుకోవాలని అన్నారు.

## పోతిన మహేష్ చేసిన వ్యాఖ్యలపై కూటమి కార్పొరేటర్లు ఆగ్రహం

**విజయవాడ,**
ఇటీవల ఎమ్మెల్యే సుజనా చౌదరి పై వైసీపీ నేత పోతిన మహేష్ చేసిన వ్యాఖ్యలపై పశ్చిమ నియోజకవర్గ కూటమి కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమ నియోజకవర్గ కూటమి కార్పొరేటర్లు మాట్లాడుతూ%%% పశ్చిమ నియోజకవర్గం 45 వ డివిజన్ సితార సెంటర్ లో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు పై పోతిన మహేష్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. వాస్తవానికి ఈ ఫుడ్ కోర్ట్ కు రెండేళ్ల క్రితమే అనుమతులు వచ్చాయి. అప్పుడు అనుమతులు వచ్చిన సమయంలో అధికారంలో ఉన్నది వైసీపీ ప్రభుత్వమే. గతంలోనే అక్కడ నేషనల్ హైవే ను ఆనుకొని అనధికారికంగా అడ్డగోలుగా చాలామంది వ్యాపారాలు చేసి అక్రమాలకు పాల్పడిన విషయం పోతిన మహేష్ తెలుసుకోవాలి.. అపుడు అలాంటి వారి నుంచి పోతిన మహేష్ కు ఏమైనా ముడుపులు అందాయేమో ఆయనకే తెలియాలి. అభివృద్ధి ని అడ్డుకోవడం కోసమే పోతిన మహేష్ లాంటి వాళ్ళు ఆ ఫుడ్ కోర్ట్ లు బార్ లు, మందు షాప్ లకు మంచింగ్ కోసం అని నోటిదురుసు మాటలు మాట్లాడుతున్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టి పెట్టారు. అక్కడ రోడ్డు విస్తరణ, డ్రెయిన్లు మరమత్తులు చేయాల్సి ఉంది కాబట్టి వాటి మీద కూడా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సుజనా చౌదరి గారిది కేవలం అభివృద్ధి మంత్రమే తప్ప వైసీపీ నాయకుల మాదిరిగా నీచ రాజకీయాలు చేయరు అన్న విషయం ప్రజలందరికీ తెలుసు.

# నాసిరకం మద్యంతో పేదలు ప్రాణాలు తీశారు

**-మద్యం కంపెనీలు నుండి భారీగా ముడుపులు**

**-బొత్స అసత్య ప్రచారాలు మానుకోవాలి**

**టీడీపి నేత కిమిడి నాగార్జున**

విజయనగరం, ఎల్లోసింగం ప్రతినిధి

వైసిపి హయాంలో మద్యం అమ్మకాల్లో భారీ కుంభకోణం జరిగిందని విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. విజయనగరంలో బుధవారం నాగార్జున విలేకరులతో మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో నాసిరకం కల్తీ మద్యం తాగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు.
 మద్యం కుంభకోణంలో భాగస్వాములైన అందరి పైన మర్డర్ కేస్ నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాసిరకం మద్యంతో ఎంతో మంది కుటుంబాలు నాశనం అయ్యావిని అన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు అన్యాయం అంటూ వైకాపా నాయకులు ప్రకటన చేయడం సిగ్గుచేటు అన్నారు. వైకాపా నాయకులకు నిబద్ధత ఉందా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం చూసి దేశంలో ప్రజలు ఆశ్చర్య చెందుతున్నారు.గత ఐదేళ్లలో డబ్బులు సంచులు వైసిపి నాయకులుకు రావడానికి నాసిరకం మద్యాన్ని అమ్మకాలు చేసిన విషయం వాస్తవం కాదా ఆని ప్రశ్నించారు. ప్రెసిడెంట్ మెడల్, గుడ్ మార్నింగ్, గుడ్ నైట్ లాంటి బ్రాండ్ల మద్యనే అమ్మకాలు చేసి పేదల ఆరోగ్యాన్ని తీవ్రంగా నాశనం చేశారన్నారు. మద్యం కంపెనీలతో కుమ్మక్కై ముడుపులు తీసుకుని నాశరకం మద్యాన్ని అమ్మరని అన్నారు. పెద్ద కంపెనీల నుంచి ముడుపులు రావని ఉద్దేశంతోనే ఆయా బ్రాండ్లను అమ్మకాలు చేయలేదన్నారు. ఇలాంటి భారీ కుంభకాణాలకు పాల్పడితే ఎందుకు అరెస్టు చేయరని ప్రశ్నించారు. మాజీమంత్రి బొత్స సత్యనారాయణ, జడ్పీ చైర్మన్ మధ్య శ్రీనివాసరావు జిల్లావ్యాప్తంగా జరిగిన వైసీపీ సభల్లో పాల్గొని అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు .ఐదు సంవత్సరాలు వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి అతలాకుతలం చేసినందుకే రాష్ట్ర ప్రజలు మీకు 11 సీట్లు పరిమితం చేసి కూటమికి అధికారం ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు వైసిపి పాలనకు విసుగు చెంది, నష్టపోయి మిమ్మల్ని ఇంటికి పరిమితం చేశారు. మాజీమంత్రి బొత్స సత్యనారాయణ, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు ఉనికి కాపాడుకోవడానికి సభలు నిర్వహించి లేనిపోని ప్రకటనలు చేస్తున్నారన్నారు. వైసిపి హయంలో రాష్ట్ర ఆర్థిక పూర్తిగా సర్వనాశనం చేయడం చేసినప్పటికీ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారున్నారు. ప్రజలను మోసం చేసింది వైసీపీ ప్రభుత్వమేనన్నారు. బొబ్బిలి గ్రోత్ సెంటర్లో 30 ఎకరాలు 10 లక్షలకు తీసుకున్న సంపన్నులు ఎవరని ప్రశ్నించారు. %ూజూఱఅఎ% ఎకరా రూ.60 లక్షలకి ఇస్తుంటే... అతి తక్కువ ధరకు




తీసుకున్నది మీరు కాదని ప్రశ్నించారు. గత వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రవ్యాప్తంగా 1600 మంది ఉపాధ్యాయుల అక్రమ బదిలీలకు ఒక్కొక్కరి నుంచి రూ. 5 లక్షలు నుంచి రూ.7 లక్షలు వసూలు చేసింది ఎవరని ప్రశ్నించారు. 2021- 22, 2022-23 విద్యా సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రూ.150 కోట్లు విలువ గల ఏడు లక్షల స్కూల్ బ్యాగులు అదనంగా కొనుగోలు చేసి నిధులు దుర్వినియోగం చేసింది ఎవరని ప్రశ్నించారు. ఆ బ్యాగులు ఎక్కడున్నాయి ఇంతవరకు తెలియదన్నారు. బ్యాగుల అవినీతి చేసింది ఎవరని ప్రశ్నించారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వాటి సమాధానం చెప్పకుండా కూటమి ప్రభుత్వంపై బురద జల్లడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో మైలపల్లి పైడిరాజు, పెన్మత్స శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

# దివ్యాంగులను ఆదుకుంటున్న విపిఆర్ ఫౌండేషన్

- **కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు 200 ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందించాం**
- **దివ్యాంగులకు అండగా వుండాలన్నది ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సంకల్పం**
- **జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 955 ట్రై సైకిళ్లు అందించాం**
- **దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందచేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి**

విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు పంపిణి చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. నెల్లూరు మాగుంట లే ఔట్ లోని విపిఆర్ నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని విడవలూరు, కొడవలూరు, కోవూరు మండలాలకు చెందిన నలుగురు దివ్యాంగులకు ఆమె ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ దివ్యాంగులకు అండగా వుండాలన్నది ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సంకల్పమన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో దశల వారీగా 200 ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు పంపిణి చేసినట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు తెలిపారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇప్పటి వరకు 955 ట్రై సైకిళ్ళు అందించినట్లు ఆమె పేర్కొన్నారు. నడవలేక నిరాశ నిస్పృహలో వున్న దివ్యాంగులలో ఆత్మస్థైర్యం నింపడం కోసమే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఆమె వెల్లడించారు.



# పి4 పై ప్రత్యేక సమావేశం



గుంటూరు, ఎల్లోసింగం ప్రతినిధి

రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న మొదటి పది శాతం మంది (మార్గదర్శులు) అట్టడుగున ఉన్న 20 శాతం (బంగారు) కుటుంబాలను దత్తత తీసుకొని సహకారం అందించే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం, దాతలు, ప్రజలు బాగస్వామ్యం (పీ4) కార్యక్రమాన్ని ప్రారంభించారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో అదనపు కమిషనర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రత్యేక అధికారి చల్లా ఓబులేసులతో కలిసి నగరంలో హాస్పిటల్స్, విద్యా సంస్థల ప్రతినిధులతో పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టిసిపేషన్ (పి4)పై ప్రత్యేక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం వార్డ్ సభల ద్వారా నీడ్ అసెస్మెంట్ సర్వే వార్డ్ సచివాలయాల వారీగా జరుగుతుందని సర్వే అనంతరం మార్గదర్శకులుగా బంగారు కుటుంబాల అవసరాలకు తగిన విధంగా దత్తత తీసుకోవచ్చున్నారు. కనుక నగరంలోని హాస్పిటల్స్, విద్యా సంస్థలు తమ సంస్థల వివరాలతో పీ4 వెబ్ సైట్ లో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. పీ4 కార్యక్రమంలో బంగారు కుటుంబాలకు అవసరమైన స్వల్పకాలిక, దీర్ఘకాలిక సహాయాలను మార్గదర్శులు అందించవచ్చున్నారు. సమాజంలో ఆర్ధిక అసమానతలు తొలగించి అట్టడుగున ఉన్న కుటుంబాల ఆర్ధికాభివృద్ధి కోసం అమలు చేస్తున్న పీ4 కార్యక్రమంలో మార్గదర్శులుగా ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలన్నారు. ప్రతి కుటుంబానికి విద్యా, వైద్యం అతి ముఖ్యమైన అవసరమని అందువలన వైద్యా, విద్యా సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. మార్గదర్శులు దత్తత తీసుకున్న బంగారు కుటుంబాలకు కేవలం ఆర్ధిక సహాయం అందించటమే కాకుండా వారు అవకాశాలను అందిపుచ్చుకునేలా ప్రోత్సహించటం, నైపుణ్యాల శిక్షణను అందించవచ్చున్నారు. అనంతరం కమిషనర్ చాంబర్ లో గుంటూరు క్రేడాయ్ చాప్టర్ ప్రతినిధులు కమిషనర్ ని కలిసి పీ4లో భాగస్వాములు అవుతామని తెలిపారు.సమావేశంలో గుంటూరు ఇంచార్జి ఎంహెచ్ఓలు రామారావు, సోమశేఖర్, ఎస్ఎస్ సాంబయ్య, క్రెడాయ్ ఏపి చైర్మన్ ఆళ్ళ శివారెడ్డి, మామిడిరాము, వినోదరెడ్డి, రాజగోపాల్, హాస్పిటల్స్, విద్యా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హామీలన్నీ నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంది

**-అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాము**

**-సూర్యఘర్ ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గిపోతాయి**

**-స్మార్ట్ మీటర్లపై కుట్ర పన్ని గందరగోళం సృష్టిస్తున్నారు**

**-ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



రాజమండ్రి, ఎల్లో సింగం ప్రతినిధి జూలై 23 :-
ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు %-% ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మంత్రి గొట్టిపాటి బుధవారం తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించారు. రాజా నగరం, నిడదవోలు నియోజకవర్గాల్లోని వివిధ గ్రామాల్లో ప్రజలను కలిసి సంక్షేమ పథకాల ఫలాలు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాన్ని మంత్రి స్థానికులకు వివరించారు. త్వరలోనే ఉచిత బస్ తో పాటు రైతులకు రూ.20 వేలు కూడా మూడు విడతల్లో అందిస్తామన్నారు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హులై ఉండి సాంకేతిక కారణాలతో పథకాలు అందని వారి వివరాలను స్థానిక కేఎస్ఎస్ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి సహకరించాలని సూచించారు. సూర్యఘర్ పథకం ద్వారా ప్రజలు అత్యధిక లబ్ధి పొందవచ్చని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఒక్కొక్క నియోజకవర్గంలో 10 వేల మంది సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే వెసులు బాటు ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చన్నారు. దీని ద్వారా విద్యుత్ బిల్లులు బాగా తగ్గిపోతాయని తెలిపారు. ఉత్పత్తి అయిన మిగులు విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. సీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులకు అంతరాయం లేని, లో ఓల్టేజ్ సమస్యలు లేని నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేస్తామని చెప్పారు. రాజా నగరం నియోజకవర్గ పరిధిలో కొందరు రైతులు తమ ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనానికి గురైన విషయాన్ని తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. వారికి వెంటనే ప్రత్యామ్నాయ ట్రాన్స్ ఫార్మర్లు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు. సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ల సహాయంతో సిబ్బంది కొరతను అధిగమిస్తున్నామన్నారు. అవసరం అయితే సీఎం ఆదేశాలకు అనుగుణంగా నూతన సిబ్బంది నియామక ప్రక్రియ చేపడతామని స్పష్టం చేశారు. స్మార్ట్ మీటర్లకు సంబంధించి కూటమి ప్రభుత్వంపై కొందరు కుట్రలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల వినియోగంలో ఒకటి రెండు చోట్ల వచ్చిన చిన్న చిన్న సమస్యలతో గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. స్మార్ట్ మీటర్లకు సంబంధించి వచ్చిన సమస్యలకు ప్రభుత్వమే బాధ్యత తీసుకుని పరిష్కరిస్తుందని తెలిపారు. ముందుగా పారిశ్రామిక, వ్యాపార అవసరాలకు వినియోగించిన తరువాత పబ్లిక్ వినియోగానికి స్మార్ట్ మీటర్లను వాడాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. 2014 నుంచి 19 వరకు మిగులు విద్యుత్తుతో అప్పగించామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఆ తరువాత అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని గుర్తు చేశారు. విద్యుత్ వ్యవస్థను సర్వ నాశనం చేశారని మండి పడ్డారు. ప్రతి ఏడాదీ 6 నుంచి 8 శాతం విద్యుత్ వినియోగం పెరుగుతుందన్నారు. దీనికి తగిన విధంగా సబ్ స్టేషన్ల నిర్మాణం, కొత్త లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలకు విద్యుత్ అంతరాయాలు, లో ఓల్టేజ్ సమస్యలు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## పంచాయతీ అధికారుల సూచనలు పాటించిన వారిపై చర్యలు

**-మొదటి హెచ్చరికగా తోపుడు బళ్లను**
**పంచాయతీ కార్యాలయానికి తరలింపు**

**-ఇకపై జరిమానా విధింపకు రంగం సిద్ధం**

**- కుళ్ళిన పళ్ళు నిలువయించేందుకు**
**ఉపయోగిస్తున్న పోలీస్ బీట్,**






శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 23 :-
శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండల కేంద్రంలో పరిసరాల పరిశుభ్రతపై పంచాయతీ అధికారులు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండే ప్రత్యేక పర్యవేక్షణ తొ చెత్త తరలింపు మురిక కాలువల పరిశుభ్రత వంటి కార్యక్రమాలు మండల ఈ ఓ పి ఆర్ డి శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి శైలజ, దగ్గరుండి మరీ పర్యవేక్షిస్తున్నారు ఇప్పటికే చిరు వ్యాపారులను తడి పొడి చెత్త వేరు చేయాలని రోడ్లపై వేదాలు వేయరాదని పంచాయతీ వాహనం వచ్చేటప్పుడే వాహనంలో చెత్త వెయ్యాలని పలుమార్లు హెచ్చరించటమే కాకుండా విధిస్తామని కూడా హెచ్చరికలు జారీ చేశారు కానీ కొంతమంది చిరు వ్యాపారులు అధికారుల మాట పెడచెవిన పెట్టి వారు ఏం చేస్తారులే అనే దిమాతో కుల్లిన పళ్లతో పాటు వ్యర్థాలను సైతం ఎక్కడికి అక్కడే పడి వేయడంతో బుధవారం ఉదయం ఈఓపిఆర్డి శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి శైలజ, సానిటరీ సూపర్వైజర్ ఎం వి ఆర్ ఎల్ ఎస్ ప్రసాద్ తో కలిసి, పరిసరాలు పర్యవేక్షణ సమయంలో పోలీసులు ప్రహారా కాసేందుకు బీట్ ఏర్పాటు చేసుకోగా వాటిలో కుళ్ళిన వ్యర్థాలు మధు అనే వ్యాపారి ఉంచి పరిసర ప్రాంతాలు దుర్గంధం వెదజల్లడంతో వాటిలో పురుగులు సైతం కనిపించడంతో ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న తోపుడుబళ్లను స్వాధీన పరుచుకున్నారు అనంతరం వారిని పంచాయతీ కార్యాలయానికి పిలిచి ఇది మొదటి తప్పుగా పరిగణిస్తూ విడిచి పెడుతున్నామని మరలా చేసినట్లు అయితే పంచాయతీరాజ్ చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుని కేసులు బనాయించి అపరాధ రుసుం విధిస్తామని తెలిపారు

## గ్రామాలలో సేంద్రియ వ్యవసాయం పద్ధతులు పెంచుదాం మన ఆరోగ్య మరింత మెరుగుపరుద్దాం



కుప్పం: జూలై 23/(ఎల్లో సింగం)
కుప్పం మండలం చందం పంచాయతీ కొత్త ఇండ్ల గ్రామంలో ఈరోజు ఏపీ సీ ఎన్ ఎఫ్ ప్రోగ్రాం-హెల్త్ అండ్ ను ట్రిన్ విభాగంలో కార్యక్రమాలు నిర్వహిస్తూ సుధా రత్న ఎస్ ఆర్ పి మాట్లాడుతూ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఆరోగ్యం పోషక ఆహారం నీటి శుభ్రత మల విసర్జన నిర్వహణ చేతులు శుభ్రంగా కడుకుట గార్డెన్ ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది దేశ నలుమూలల ఎక్కడ చూసినా రోగ హీరోగాక వ్యక్తులు కనపడుతున్నారు వాటికి కారణం మనం పండించే పంటల ద్వారా పిచికారి చేసే మందుల ద్వారా ఎలాంటి మందులు వాడకుండా సేంద్రియ వ్యవసాయంతో వ్యవసాయం చేసి ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయాన్ని పాటించడం మన ఆరోగ్యాన్ని మెరుగుపరుద్దాం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుదాం మన ఆరోగ్య భద్రతను తీసుకుందాం కార్యక్రమంలో సుధా రత్న ఎస్ఆర్పి విజయలక్ష్మి హెచ్ ఎన్ ఎన్ ఎఫ్ ఎఫ్ సుబ్రహ్మణ్యం యూనిట్ ఇంచార్జ్ మరియు కొత్త ఇండ్లు హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు

## పార్కింగ్ ప్రదేశం గా మారిపోతున్న ఆర్ యు బి అంతర్ మార్గం

## రాకపోకలు సాగించే వారికి నరకయాతన

### రైల్వే అధికారులు షెడ్డు వేసి సమస్యలు ఎక్కువ చేశారంటూ ప్రజల ఆరోపణ



శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 23 :-
శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండల కేంద్రంలో రైల్వే అధికారులు లెవెల్ క్రాసింగ్ గేటును తొలగించి ఆ ప్రదేశంలో ఆర్యుబి కట్టి ప్రజల కష్టాలకు స్వస్తి పలుకుతారు అని అనుకుంటే ఆ కష్టాలు ఇంకాస్త తీవ్రతరం అయ్యాయా తప్ప ఎటువంటి వెసులుబాటు కలగలేదని వాహన చోదకులు పాదచారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు నిత్యం ఈ రహదారి గుండా సుమారు నాలుగు మండలాల ప్రజలు పలు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు వేలాదిమంది ప్రయాణిస్తూ ఉంటారు అలాంటి ప్రాముఖ్యత కలిగిన ఈ ఆర్ యు బి అంతర్ మార్గంలో అనధికారిక వ్యాపారాలతో పాటు అక్రమ పార్కింగ్ వలన అటువైపు రాకపోకలు సాగించేవారు తీవ్ర ఇబ్బందులకు గురి అవ్వడమే కాకుండా ఒక్కో సందర్భంలో వ్యాపారుల వలన ట్రాఫిక్ స్తంభించి నానా యాతన పడుతున్నామని వాహనచోదకులు అంటున్నారు ఈ ప్రాంతంలో అనధికారిక పార్కింగ్ అనధికారిక వ్యాపారాలు తొలగించి అటువైపు రాకపోకలు సాగించే వారికి మార్గం శుభం చేయాలని ప్రజలు కోరుతున్నారు

## “సుపరిపాలనలో తొలి అడుగు” కార్యక్రమం



విజయనగరం ఎల్లో సింగం న్యూస్
“సుపరిపాలనలో తొలి అడుగు” కార్యక్రమంలో భాగంగా ఈరోజు 2వ, 3వ మరియు 4వ డివిజన్ల లో శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు పర్యటించారు. ఈ సందర్భంగా 3 వ డివిజన్ లో వ్యాసన్నారాయణ మెట్ట ఎదురుగా ఫోర్త్ బిట్ లో నూతన పార్టీ కార్యాలయమును ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు, తదుపరి పూల్ బాగ్ కొలనీ ఆటో జంక్షన్ వద్ద సమావేశం నిర్వహించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ శ్రీ కిమిడి నాగార్జున గారు పాల్గొన్నారు.

# మత్స్యకారుని కుటుంబానికి రూ. 10 లక్షల సాయం

## గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ

గార మండలం బందరువానిపేటకు చెందిన మత్స్యకారుడు బడి గజేంద్ర మృతి చెందడంతో ఆయన కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో ప్రభుత్వం రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. ఈ పరిహారంలో ప్రభుత్వం నుంచి రూ.5 లక్షలు, మత్స్యశాఖ నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు తప్పనిసరిగా భద్రతా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మత్స్యశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయి దుఃఖంలో ఉన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి భరోసా ఇచ్చిందని, అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సాయం మంజూరు చేయడం వల్ల మృతుడి కుటుంబానికి తక్షణ భరోసా లభించిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.



## కైకలూరు 117 వ బూత్ లో సుపరిపాలన లో - తొలి అడుగు 4.1 కార్యక్రమం

కైకలూరు ఎల్లో సింగం ప్రతినిధి జూలై 23 :-
ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు 117 వ బూత్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు - విద్యా ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యం లో ఇంటింటికి వెళ్ళి " సుపరిపాలన లో - తొలి అడుగు 4.1 కార్యక్రమంలో " పాల్గొని సంవత్సరకాలం లో ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి సమస్యలను నమోదు చేయించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి ఛైర్మన్ - మాజీ మంత్రి వర్యులు - కైకలూరు నియోజకవర్గ పెద్దాయన - శాసనభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారు,మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు గారు,బి.కె.యమ్ నాని, రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ),తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు చాబత్తిన విజయ్,జనసేన నాయకులు కొల్లివరప్రసాద్(బాబి),నల్లగోపుల చలపతి(నాని),పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్,నియోజకవర్గ టిడిపి యస్.సి.సెల్ ప్రధాన కార్యదర్శి ఈద వెంకటస్వామి,బిజెపి నాయకులు పెరిచర్ల ప్రసాద్ రాజు,జిల్లా టిడిపి రజక సాధికారిక డైరెక్టర్ కంచర్ల రామకృష్ణ,బిజెపి కార్యదర్శి సమయం ఏసుబాబు,తామరకొల్లు నీటి సంఘం అధ్యక్షులు గంగుల ఏసురాజు,వేల్పూరి చంద్రమోహన్,క్లస్టర్ 6 కో కన్వీనర్ పళ్ళెం తాతారావు, జిల్లా క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు గోట్రు పాట్రిక్ పాల్,రామిశెట్టి బుజ్జి,కంబాల వినోద్ రావు,సూరగాని కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి నియోజకవర్గంలోని యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు

తిరుపతి,ఎల్లో సింగం ప్రతినిధి జూలై 23 :-
ప్రతి నియోజకవర్గంలోని యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని , అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ,ఆధ్వర్యంలో కోనేటి ఆదిమూలం, శాసనసభ్యులు, సత్యవేడు నియోజకవర్గం వారి యొక్క సహాయ సహకారాలతో ఎంకేటి మహల్, పిచ్చాటూరు నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోనేటి ఆదిమూలం, శాసనసభ్యులు జాబ్ మేళా ను ప్రారంభించారు.ముఖ్య అతిధులు కోనేటి ఆదిమూలం %మీూా%, జాబ్ మేళా ను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి 20 లక్షలు ఉద్యోగాలలో భాగంగా ఇక్కడ ఈరోజు జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారికి 12000/- నుంచి 20000/- వరకు వేతన సదుపాయం కలదు అని తెలియజేశారు అదేవిధంగా ఉద్యోగంలో సెలెక్ట్ కాని వారికి త్వరలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తాను అని తెలియజేశారు. స్థానిక శాసన సభ్యులు మాట్లాడుతూ మన సత్యవేడు నియోజకవర్గం లో ప్రతి 90 రోజులకు ఒకసారి సత్యవేడు నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి ఒక మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ఒక జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలియజేశారు.




# ప్రత్యేక మహిళ కారాగారాన్ని సందర్శన

రాజమహేంద్రవరం , ఎల్లో సింగం ప్రతినిధి జూలై 23 :-
బుధవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీ లక్ష్మి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారాన్ని మరియు ప్రత్యేక మహిళ కారాగారాన్ని సందర్శించారు. ఆహార ప్రమాణాలు మరియు ఇతర సదుపాయాలను పరిశీలించారు. కారాగారం లోని ఖైదీలతో మరియు ఖైదీల కుటుంబ సభ్యుల తో మాట్లాడారు. వారి తరపున ఉచితంగా వాదించేందుకు న్యాయవాదులు కావాలన్నా, బెయిల్ పిటీషన్లు, పై కోర్టుల్లో అప్పీలు వెయ్యాలన్నా, మరే ఇతర న్యాయ సహాయం కావాలన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సహకరిస్తుందని తెలిపారు. ఇందుకోసం జిల్లా న్యాయ సేవకాధికార సంస్థ నియమించిన పారా లీగల్ వాలంటీర్ల ద్వారా తమకు అర్జీలను అందించాలని అన్నారు. ముద్దాయిలు, ఖైదీల గురించి పనిచేస్తున్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. బాత్ రూమ్ లకు డోర్ లు సరిగ్గా లేకపోవడం గమనించి, తక్షణ మరమ్మత్తులు నిర్వహణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



## టి. బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యాక్రమం భాగంగా ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ డి.మ్ హెచ్.ఓ. డాక్టర్ రమేష్ బాబు...



టి. బి. ముక్త్ భారత్ అభియాన్ 100రోజుల ఈ కార్యక్రమం లో భాగంగా స్థానిక సామజిక ఆరోగ్య కేంద్రం లో టీబీసెంటర్, లింక్ ఏ ర్ టి సెంటర్, టీబీ, ఐసీటీసీ ల్యాబ్ ను తనిఖీ చేశారు, రికార్డు లను మరియు కేస్ లు అందించు సేవలు మరియు దిబిటి గురించి ఆరా తీశారు. పోషణ మిత్ర కిట్స్ పంపిణి గురించి వివరాలు సేకరించి సంతృప్తి చెందరు. స్థానిక ఆసుపత్రి డాక్టర్స్ గారికి ప్రోగ్రామ్ గురించి వివరించారు, వలనరబుల్ వక్తుల కి గళ్ళ పరీక్ష మరియు %ఇ% రే రిఫరల్ చేయాలని తెలియచేసారు.ఈ టీబీ ముక్తా భరత్ అభయాన్ కారక్రమం లో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి పొగత్రాగు వారిని, మద్యం సేవించు వారిని, గతం లో టి. బి. జబ్బు వచ్చి భాగైన వారిని, హెచ్. ఐ. వి. పాజిటివ్ వారిని, బి. ఎమ్. ఐ 18 కంటే తక్కువ ఉన్న వారిని, గర్భవతులను, షుగర్ ఉన్న వారిని గుర్తించి వారికి గళ్ళ పరీక్షలు నిర్వహించి, వారికి పాజిటివ్ వచ్చిన యెడల ఆరు నెలల చికిత్స ఉచితంగా ప్రారంభించడం జరుగుతుంది అన్నారు. చికిత్స సమయం లో రోగి ఖాతా లో రు 1000/-జమ చేయడం జరుగుతుంది అన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం కోసం వారికి ఇవ్వడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమం లో డాక్టర్స్ %ణతీ%. సోని, %ణతీ%. నీలిమ, %సతీ%. శివాని %ణతీ%. హిమబిందు టీబీ సూపర్వైజర్ వై.నాగిరెడ్డి, కౌన్సిలర్ లోకేష్, ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ మూర్తి, శ్రీలక్ష్మి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వా సంచార వాహనం దగ్గర కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్






మంగళవారం వాల్మీకి పురం 1 సచివాలయం పరిధిలో ఆయన ఆకస్మికతనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్ లు ప్రజలకు అందించిన సేవలు మందులుకొరత గురించి ఆరా తీశారు, %ఝ%, , రికార్డులను తనిఖీ చేసి గర్భిణీ లకి అందు తున్న సేవలు వైద్య పరీక్షలు ను అడిగి తెలుసుకున్నారు. జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ అంటు వ్యాధులు, జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిత్యంవైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలని, ఇంటి పరిసరాలలో నీటి తొట్టిలలో, గుంతలలో, దోమలార్వాతో జ్వరాలు వచ్చే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఎక్కువ కాలం నిల్వ ఉంచకుండా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నీ పాటించాలని, మురికి కుంటలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, వేస్ట్ ఆయిల్ బాల్స్వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్వేయించి తగు జాగ్రత్తలు పాటించి లార్వా వృద్ధి చెందకుండా చూసుకోవాలని ,వైద్య సిబ్బంది తరచూ గ్రామాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించి, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబి సూపర్వైజర్నాగిరెడ్డి ఎం ఎల్ హెచ్ పి అమృత, డీఈఓ అయేషా,ఆశ స్వరూప ,104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలు అమలుచేసి , సుపరిపాలన అందించటమే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం

విజయనగరం, గంట్యాడ :జులై 23::ఎల్లో సింగం న్యూస్

గంట్యాడ మండలం మదనాపురం, తాటిపూడి గ్రామాలలో సుపరిపాలనకు డోర్ టూ డోర్ తొలి అడుగు కార్యక్రమంలో "గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో" స్థానిక నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ,స్థానికంగా ఉన్న సమస్యలను రికార్డు చేస్తూ, ప్రభుత్వ పనితీరు ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లో ఎవరికైనా రాకపోతే, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని హామీ ఇచ్చారు.ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని హామీ ఇచ్చారు. అలాగే ఇంకా మరెన్నో పథకాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా అమలుపరుస్తామని, కూటమి ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషం గా ఉన్నారని తెలిపారు.జగన్ రెడ్డి హయాంలో రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసినా, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టినా కూటమి ప్రభుత్వం ఏర్పడి చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన నాటి నుండి, ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా, ప్రతి నెలా పెన్షన్లు, ప్రతి నెల రేషన్, ప్రతినెలా ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు, దీపం పథకం లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు,ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ, ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని చూడాలని కోరుకున్న ముఖ్యమంత్రి



చంద్రబాబు గారని, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, అమరావతి రాజధానిని నిర్మించాలన్న, అమరావతి రాజధానిని నిర్మించాలన్న,పోలవరాన్ని పూర్తి చేయాలన్న కూటమి ప్రభుత్వం ఇంకా 30 సంవత్సరాలు అధికారంలో ఉండాలన్న అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు జి. శ్రీనివాస్ రావు, పోలి నాయుడు,కూటమి ప్రభుత్వం నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## పదేళ్ల సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు

**-డ్రైనేజీ సమస్య గురించి పట్టించుకోని వైసీపీ నాయకులు**

**-ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో నూతన కాలువ నిర్మాణం**

**-ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు, టీడీపీ నాయకులు**



అనంతపురంజూలై 23/ఎల్లో సింగం

అనంతపురం నగరంలోని 20వ డివిజన్ లో పదేళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. డివిజన్ లోని పెద్దమ్మ గుడి బోయ వీధిలో గత కొన్నేళ్లుగా డ్రైనేజీ, రోడ్డు సమస్య ఉంది. చిన్నపాటి వర్షం వచ్చినా లేదా నీరు ఎక్కువగా వచ్చినా రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తుండేది. దీనిపై వైసీపీ నాయకులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదు. ఇటీవల ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృష్టికి ఈ సమస్యను స్థానిక టీడీపీ నాయకులు షరీన, ఇమ్రాన్ లు తీసుకెళ్లారు. దీంతో వెంటనే నిధులు మంజూరు చేయించారు. నాలుగు రోజుల క్రితం మంత్రి నారాయణ చేతుల మీదుగా నగరంలోని పలు డ్రైనేజీలు, రోడ్లకు భూమి పూజ చేశారు. తాజాగా ఇందుకు సంబంధించిన పనులు కాలనీలో ప్రారంభమయ్యాయి. దీనిపై స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. పదేళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యకుస్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. పదేళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపారని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. సమస్య ఉందని చెప్పిన వెంటనే పరిష్కారం చూపించే నాయకుడు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అని స్థానిక టీడీపీ నాయకులు కొనియాడారు. ఈ పనులను మాజీ కో ఆప్షన్ సభ్యురాలు షరీన, 20వ డివిజన్ ఇంచార్జ్ ఇమ్రాన్ షైక్, టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ ప్రసాద్, డివిజన్ నాయకులు వేణు, ఖాజు, దాదాపీర్, అలీ తదితరులు పరిశీలించారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సారథ్యంలో మరువకొమ్మ కాలనీ ప్రొడక్షన్ వాల్ నిర్మిస్తాం

### సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ



అనంతపురం జూలై 23/ఎల్లో సింగం

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సారథ్యంలో మరువకొమ్మ కాలనీ రూపురేఖలు మారనున్నాయని తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ పేర్కొన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనలతో సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా 21వ డివిజన్ మరువకొమ్మ కాలనీ నందు స్థానిక టిడిపి నాయకులతో కలసి సాకే లక్ష్మీనరసింహ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధ్యర్యంలో అనంతపురం నగరంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యలను ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సారథ్యంలో అనంతపురం నగరం రూపురేఖలు మారనున్నాయని తెలిపారు. మరి కొద్ది రోజుల్లోనే మరువకొమ్మ కాలువకు ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తున్నారన్నారు. కాలనిలో చాలా సంవత్సరాలు నివాసులు ఏర్పాటు చేసుకుని ఉన్నామని, వీటికి ఇళ్ల పట్టాలు లేవని తెలిపారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాట ప్రసాద్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఇళ్ల పట్టాలు మంజూరు చేయనున్నట్టు సాకే లక్ష్మీనరసింహ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ లు శివకుమార్, నాగరాజు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరినీ కలుపుకొని సమస్యలను పరిష్కరించండి చంద్రగిరి ఎమ్మెల్యే



రామచంద్రపురం జూలై 23/ఎల్లో సింగం

రామచంద్రపురం మండలం జిల్లా కమిటీ సభ్యులు, మండల సీనియర్ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజల అభివృద్ధి నా బాధ్యత చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని టిడిపి నాయకులు, కార్యకర్తలు,ప్రజల సమష్టి కృషితో నా విజయం ఎమ్మెల్యే నిత్యం మీతోనే ఉంటా మీలో ఒకడిగా మెలుగుతా ఎమ్మెల్యే మండలంలో సమస్యలు నా దృష్టికి తీసుకురండి నాతో మనసు విప్పి నిజాలు నిర్భయంగా చెప్పండి అప్పుడే నాకు ఏమి చేయాలో తెలుస్తుంది .మండలంలో గుడి బడి రోడ్లు ప్రతి ఒక్కటి అభివృద్ధి చేసుకుందాం.క్లస్టర్, బూతు, యూనిట్ ఇన్చార్జులతో ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తీసుకోవాలి.మండలంలోని కూటమి ప్రభుత్వ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉండి ప్రతి ఒక్కరి ఎదుగుదలకు సహకరిస్తా: ఎమ్మెల్యే పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలి.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనాలి.గత వైసిపి ప్రభుత్వంలో మంజూరు చేసిన దొంగ పట్టాలను గుర్తించి చర్యలు చేపడతాం.మండలంలో ప్రభుత్వ కార్యాలయాలలో సిబ్బంది కొరతను నా దృష్టికి తెచ్చారు. వీలైనంత త్వరగా సమస్య పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నిస్తా.గ్రామాలలో ప్రజలకు కావలసిన రేషన్ కార్డులు, ఇన్కమ్ సర్టిఫికెట్లు నాయకులు దగ్గరుండి చేయాలి.నియోజకవర్గంలోని అన్ని మండలాలను పార్టీలకు అతీతంగా అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నా.మీరు చెప్పిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపడతా ఎమ్మెల్యే మండలంలో ఇప్పటివరకు చేసిన అభివృద్ధిని ప్రజలకు సవివరంగా వివరించాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తకు నాయకులకు ఉంది.

## గుండె పోటు పై అవగాహన పెంచుకోవాలి

### -ఎన్టీఆర్ వర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.చంద్ర శేఖర్

విజయవాడ, :జూలై 23/ఎల్లో సింగం

కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ చాప్టర్ కాన్ఫరెన్స్ ను ఈ నెల 18 నుంచి 20 వరకు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడలోని ఆయుష్ ఆసుపత్రిలో బుధవారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, కార్డియాలజిస్ట్, సెంట్రల్ సిఎస్ఐ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబెర్ డాక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ థ్రంబోలైటిథెరపీ అంటే క్లాట్ బ్లస్టర్స్ అని, రక్తనాళాల్లో బ్లడ్ క్లాట్స్ ను కరిగించి రక్తప్రసరణ సరిగా జరిగేల చేస్తుందని చెప్పారు. చాతి నొప్పి వచ్చిన అరగంటలో ఆసుపత్రికి వస్తే థ్రంబోలైటిథెరపీ చేస్తారన్నారు.

## సమాచార హక్కు చట్టం-2005 పై అవగాహన సదస్సు

తిరుపతి, జూలై 23/ఎల్లో సింగం

తిరుపతిలోని యూత్ హాస్టల్ లో ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం విభాగం వారు సమాచార హక్కు చట్టం- 2005 పైన మహిళా సంఘం సభ్యులు, మహిళలకు, రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ విభాగం లో ఉన్నటువంటి ఎలాంటి సమాచారం అయినా తెలుసుకోవాలి అనుకున్న వారు సమాచార హక్కు చట్టం %-% 2005 నిబంధనల ప్రకారం వారు చలానా కట్టి తగు సమాచార నిమిత్తం అప్లికేషన్ దాకల్ చేసుకున్న వారికి 30 రోజులలోపు వారికి కావాల్సిన సమాచారాన్ని వారికి పోస్ట్ ద్వారా గాని లేదా సంబంధిత డాక్యుమెంట్స్ ద్వారా గాని సమాచారం అందించడం జరుగుతుందని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఏ .షణ్ముగం వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం పట్టాభి రెడ్డి, మహిళా సంఘాల సభ్యులు మహిళలు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించండి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**పాకాల జూలై 23/ఎల్లో సింగం**

చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని పాకాల మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు క్లస్టరు యూనిట్ బూత్ ఇన్చార్జిలతో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సమావేశం. మండలంలోని సమస్యలను నిర్భయంగా నా దృష్టికి తీసుకురండి ఆయా పంచాయతీలలో ప్రజలకు ఏమి అవసరమో నాకు తెలియజేయండి. కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉండి వారి ఎదుగుదలకు సహకరిస్తా.పార్టీలో వ్యక్తిగత విషయాలకు కుటుంబ కలహాలకు తావివ్వకండి ఎమ్మెల్యే నేను తెలిసో తెలియకో ఏవైనా తప్పులు చేసి ఉండి ఉంటే నిర్భయంగా నా దృష్టికి తీసుకురండి నేను నా పద్దతి మార్చుకుంటా.మండల నాయకులు గ్రామస్థాయిలో కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి.స్థానికంగా ఉన్న సమస్యలను కొన్నింటిని అప్పటికప్పుడే జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు ఉంది.గ్రామస్థాయిలో ప్రజలకు అవసరమైన రేషన్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్ తదితర వాటికి నాయకులు చొరవచూపి త్వరితగతిన వచ్చే ఏర్పాటు చేయాలి.మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న సిబ్బంది కొరతను నా దృష్టికి తీసుకువచ్చారు వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తా. పాకాల మండలంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని జరగబోయే అభివృద్ధిని నాయకులకు కార్యకర్తలకు వివరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని. గత వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రతి వ్యవస్థను నిర్వీర్యం చేశారు. కూటమి ప్రభుత్వం రాకతో మామిడి రైతులను ఆదుకునే దిశగా చర్యలు చేపట్టాం. మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ... సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొని త్వరితగతిన పూర్తి చేయాలి. మండలంలోని కొన్ని గ్రామపంచాయతీలలో మౌలిక వసతులు స్మశాన వాటికలు, ఆర్వో ప్లాంట్, సిసి రోడ్లు, వాటర్ ట్యాంకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన నాయకులు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా చూస్తాం.పాడి పరిశ్రమ అధికంగా ఉన్న ప్రాంతాలలో పశు వైద్యశాలలు ఏర్పాటుకు కృషి చేస్తా. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పార్టీలకు అతీతంగా పాకాల మండలాన్ని అభివృద్ధి పదం వైపు నడిపిస్తా : ఎమ్మెల్యే పులివర్తి నాని.



## కర్నూలు నియోజక వర్గంలో బుద్ధవారపేట 15 వార్డ్ 105 వ బూత్ లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం

**కర్నూలు23/ఎల్లో సింగం**



కూటమి ప్రభుత్వం అంధికారంలోకి వచ్చి సంవతకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు, పెద్దలు శ్రీ. నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి గౌరవ మంత్రివర్యులు పెద్దలు శ్రీ. నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు, రాష్ట్ర పార్టి అధ్యక్షులు పెద్దలు గౌ శ్రీ. పల్ల శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు, గౌరవ మంత్రివర్యులు పెద్దలు శ్రీ.%ట+% భరత్ గారి ఆదేశాల మేరకు మరియు కర్నూలుజిల్లా అధ్యక్షులు పెద్దలు గౌ శ్రీ.%ళా%. తిక్కరెడ్డి గారి ఆదేశాల మేరకు కర్నూలు నియోజక వర్గంలో నీ బుద్దవారపేట 15 వార్డ్ 105 వ బూత్ పరిధిలో ప్రతిఇంటికీ తిరుగుతు ప్రజాసమస్యలు తెలుసుకుంటు , ప్రజాసమస్యలను నమోదు చేసుకుంటూ,%చీణా% కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివస్తూ ధరూరు జేమ్స్ ఆద్వర్యంలో సుపరిపాలన లొ తొలి అడుగు కార్యక్రమంలో చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పెద్దలు గౌ శ్రీ. హనుమంతరావు చౌదరి , టిడిపి నాయకులు చలపతి గ రాము %ణ%. రాజేష్ , ఆదాము పాల్గొనటం జరిగింది.

## సీఎం హామీల అమలు పర్యవేక్షణకు కలెక్టర్ ఆకస్మిక పరిశీలన

### -మలకపల్లిలో పోసిబాబు, సుజాత కుటుంబాలను కలెక్టర్ పి ప్రశాంతి సందర్శన



**తాళ్లపూడి, 23/ఎల్లో సింగం**

తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో సీఎం కాన్వాయ్‌లో ప్రయాణించిన కామన్ మ్యాన్ సనమండ్ర పోసిబాబు కుటుంబం, అలాగే "పీ-4" కార్యక్రమంలో పాల్గొన్న ములపర్తి సుజాత కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల అమలు పురోగతిని బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూలై 1వ తేదీన ముఖ్యమంత్రి గ్రామ పర్యటన సందర్భంగా పోసిబాబు కుటుంబ ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకుని, నివాస నిర్మాణం మరియు ఉపాధి అవకాశాల కోసం చేయూతగా సహాయాన్ని అందించేందుకు అధికారులను ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే, ములపర్తి సుజాత కుటుంబానికి కూడా స్వంత ఇంటి నిర్మాణానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విషయాన్ని ఆమె తెలిపారు. ఈ హామీలను 100 రోజుల్లో పూర్తి చేయాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.పోసిబాబు కుటుంబాన్ని తాను స్వయంగా దత్తత తీసుకున్నట్లు తెలియజేసిన కలెక్టర్, వారి గృహ నిర్మాణ పనులను ఆగస్టు 15వ తేదీలోపు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జీవనోపాధి దృక్పథంతో ప్రతిపాదించిన గోకులం షెడ్యూల్ నిర్మాణానికి మంజూరు ఉత్తర్వులు తక్షణమే జారీ చేసి,జీవనోపాధి దృక్పథంతో ప్రతిపాదించిన గోకులం షెడ్యూల్ నిర్మాణానికి మంజూరు ఉత్తర్వులు తక్షణమే జారీ చేసి, పనులను వేగంగా పూర్తి చేయాలని ఎంపిడివోను ఆదేశించారు.ఈ సందర్భంగా మలకపల్లి గ్రామంలో సనమండ్ర పోసిబాబు, ములపర్తి సుజాత గృహ నిర్మాణ పురోగతిని కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. సంబంధిత శాఖలతో సమన్వయం కలిగి పనుల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ పర్యటనలో హౌసింగ్ ఇంచార్జ్ పీడీ ఎస్. భాస్కర్ రెడ్డి, డీఈ టి. శేఖర్ బాబు, తహసీల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపిడివో రెడ్డి, ఇతర అధికారులు కలెక్టర్





తిరుపతి కలెక్టరేట్‌కి విచ్చేసిన రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు మరియు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఇతర అధికారులతో కలిసి సాదరంగా స్వాగతం పలికారు.సెప్టెంబర్ నెలలో తిరుపతిలో జరగనున్న "నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ ది ఛైర్‌పర్సన్స్ ఆఫ్ కమిటీల్స్ ఆన్ ఎంపవర్మెంట్ ఆఫ్ వుమెన్ వెల్ఫేర్" కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించేందుకు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్పీకర్ అయ్యన్న పాత్రుడు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ హాజరై కీలక సూచనలు చేశారు.

## రెడ్ క్రాస్ సొసైటీ, సైనిక్ సంక్షేమ నిధికి డ్వామా నుంచి భారీ విరాళాలు

### - కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం, 23/ఎల్లో సింగం**



తూర్పు గోదావరి జిల్లాలో 35,400 మంది ఉపాధి హామీ కూలీలు సాయుధ దళాల పతక దినోత్సవ నిధికి విరాళం ఇవ్వడం తూర్పు గోదావరి జిల్లాకే గర్వ కారణమని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ శాశ్వత సభ్యత్వ నమోదు కోసం రూ.2.20 లక్షల చెక్కును, అలాగే సైనిక్ సంక్షేమ నిధికి ఉపాధి హామీ కూలీల తరపున సేకరించిన రూ.3.54 లక్షల చెక్కును జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. నాగమల్లేశ్వర రావు చేతుల మీదుగా, జిల్లా కలెక్టర్ సంబంధిత ప్రతినిధులకు అందజేశారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in